ప్రకాశం జిల్లా తేది:15.06.2025

**సింగరాయకొండ సర్కిల్ ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా ఎస్పీ గారు**

**స్టేషన్ పరిధిలో రోడ్డు యాక్సిడెంట్స్ తగ్గించటానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలి:జిల్లా ఎస్పీ గారు**

**నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సింగరాయకొండ సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ లను ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా మరియు ఆహ్లాదంగా ఉండే విధంగా చూడాలన్నారు.స్టేషన్ నిర్వహణ రికార్డులు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు.

సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

సర్కిల్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహించాలని అన్నారు.
రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలన్నారు.

సర్కిల్ పరిధిలో ప్రజలకు సైబర్ మోసాలపై, మాదకద్రవ్యాలపై జరుగు అనర్థాలపై, రోడ్డు భద్రత నియమాలు మరియు హెల్మెట్ పై అవగాహన, సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే వాటిని ఏర్పాటు చేసుకునే

విధంగా ప్రజలను ప్రోత్సహించాలాన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని  పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

స్టేషన్ కు వచ్చిన వారితో ముందుగా మర్యాదపూర్వకంగా, కుటుంబ సభ్యులవలె మాట్లాడి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపాలన్నారు. విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

జిల్లా ఎస్పీ గారి వెంట ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర మరియు సిబ్బంది ఉన్నారు.













